క్లుప్తంగా

నేడు అన్నదాన సత్రాల కమిటీ సమావేశాలు

కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండలో సోమవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా పలు సామాజిక కులాల అన్నదాన సత్రాల కమిటీ సమావేశాలు నిర్వహిస్తారని ఆయా సత్రాల కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆర్యవైశ్య, యోగి వేమన రెడ్లు, కాకతీయ కమ్మ, శ్రీకృష్ణ యాదవ అన్నదాన సత్రాల్లో కమిటీ సమావేశాలు జరుగుతాయని ఆయా అన్నదాన సత్రాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, కొప్పుల కొండారెడ్డి, ముప్పా వెంకటసుబ్బారెడ్డి, పొదిలి మాల కొండయ్యచౌదరి, పమిడి వెంకటేశ్వర్లుచౌదరి, సాదం వీరయ్య యాదవ్, ఎన్.వెంకటేశ్వర్లు యాదవ్, పిన్నిక నాగేశ్వరరావు, ఈర్ల బాలవెంకటేశ్వర్లు తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తారన్నారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పుల్లలచెరువు: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ పద్మావతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మర్రివేముల-2(బీసీ-ఎ), సిద్ధనపాలెం(ఈడబ్ల్యూస్), రెంటపల్లి-1(బీసీ-డి), సీ కొత్తపల్లి(బీసీ-బి), నాయుడుపాలెం-3(ఓసీ), ముటుకుల-1(ఓసీ)లో ఖాళీలకు ఈ నెల 9వ తేదీలోగా యర్రగొండపాలెంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి

బేస్తవారిపేట: మండలంలోని గొట్లమిండ్లు కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో, త్రిలోక పుణ్యక్షేత్రంలోని సాయిబాబా, వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో నూతన సంవత్సరం, ఆదివారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, సహస్రనామ పూజలు, కుంకుమ పూజలు, అఖండహారతి నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పింఛను సొమ్ము పెంపుపై హర్షం




పుల్లలచెరువులో లబ్ధిదారులకు పెరిగిన పింఛను అందజేస్తున్న నాయకులు

పుల్లలచెరువు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలపై మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పింఛన్ల పండగ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ పింఛను కానుకను రూ.2,500 నుంచి రూ.2,750కు పెంచడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. పుల్లలచెరువులో నిర్వహించిన కార్యక్రమంలో ఈవోఆర్డీ బాలునాయక్, సర్పంచ్ ఓబులేసు, ఎంపీటీసీ రాములు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెరిగిన పింఛన్..వృద్ధుల్లో ఆనందం

మార్కాపురం: నూతన సంవత్సరం కానుకగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్‌ను పెంచారు. జనవరి 1న పట్టణ, మండలంలో వలంటీర్లు, కౌన్సిలర్లు ఇంటింటికీ వెళ్లి పింఛన్‌ను పంపిణీ చేశారు. గత డిసెంబర్ వరకు రూ.2500 ఉన్న పింఛన్‌ను ఈ ఏడాది 1వ తేదీ నుంచి రూ.2750 పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటంతో పాటు పంపిణీ చేయడంతో వృద్ధుల్లో ఆనందం నెలకొంది. వైఎస్సార్ సీపీ దివ్యాంగుల సంఘ జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు దొడ్డా భాగ్యలక్ష్మి, ప్రసాద్, చంద్ర, రంగలక్ష్మి, నగేష్ పింఛన్లు పంపిణీ చేశారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న గోపాల్‌రెడ్డి

క్రికెట్ టోర్నమెంట్ విజేత ఇమ్మడిచెరువు

వెలిగండ్ల: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని హుస్సేన్‌పురం ఎంపీటీసీ సభ్యుడు దేవిరెడ్డి వెంకట జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇమ్మడిచెరువులో ఐఎండీ పవర్ కింగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్స్ ఆదివారంతో ముగిశాయి. ఈ టోర్నమెంట్స్‌లో విన్నర్‌గా ఇమ్మడిచెరువు టీం నిలవగా రన్నర్‌గా, వెద్దుల్లచెరువు టీం నిలిచింది. విన్నర్ టీం ఇమ్మడిచెరువుకు హుస్సేన్‌పురం ఎంపీటీసీ సభ్యుడు డి.జనార్దన్‌రెడ్డి రూ.15,116 నగదు బహుమతి అందజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కురిచేడు: ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీటీసీ నాగిరెడ్డి



దర్శి: ఒంగోలులో బాలినేనినికి శుభాకాంక్షలు చెప్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



దర్శి: బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌లకు శుభాకాంక్షలు చెబుతున్న దర్శి నాయకులు

గిద్దలూరు రూరల్: గిద్దలూరు నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023కు స్వాగతం పలుకుతూ గిద్దలూరు పట్టణంలోని నాయకుల ఇంట సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్‌రెడ్డి ఇంట యువ నాయకుడు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, ఆర్.డి.రామకృష్ణలకు కమిషనర్ వై.రామక్రిష్ణయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పాదలకుంటపల్లె గ్రామంలో ఎంపీపీ కడప లక్ష్మి ఇంట న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. స్థానిక అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ వై.నరసింహారావు, సీఐ ఫిరోజ్, తహసీల్దార్ మాతాంగి రాజా రమేష్ ప్రేమ్‌కుమార్‌కు సిబ్బంది, స్థానికులు పెద్ద ఎత్తున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సెయింట్ పాల్స్ విద్యా సంస్థల అధినేత గోన ఆశీర్వాదం, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ సూరిబాబుతో పాటుగా వైద్యులకు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు పిడతల సాయికల్పనారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి ఇంట నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

బేస్తవారిపేట: మండలంలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో పూజలు చేశారు. కేక్‌లు కట్‌చేసి పంచిపెట్టారు. అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల వద్ద నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ...

బేస్తవారిపేట మండల విద్యా వనరుల కేంద్రంలో యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎంఈవో జింకా వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ బీవీ రాజయ్య ఆదివారం ఆవిష్కరించారు. డైరీ, క్యాలెండర్లను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఏ నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ ఎస్.మధుసూదన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇండ్లా వెంకటరామిరెడ్డి, యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమరోలు: స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ఏఎస్సై గోపాలక్రిష్ణ నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. ఆదివారం పిల్లల నుంచి పెద్దల వరకు నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యాసంస్థల్లో కేకులు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎంపీపీ అమూల్య కేక్ కట్ చేయగా ఎస్‌బీఎస్‌ఆర్‌ఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 25 కిలోల కేక్‌ను కరస్పాండెంట్ నారాయణరెడ్డి కట్ చేశారు. ఎంపీపీ కామూరి అమూల్య, జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు గృహాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

దొనకొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆదివారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్, వైస్ ఎంపీపీ వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్‌లు కేకు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు బొకేలు, శాలువలు, పూలమాలలతో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి దంపతులను ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ కాలే వెంకటేశ్వరరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కురిచేడు: నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి కార్యాలయంలో జెడ్పీటీసీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు సర్పంచ్ కేశనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీ బుల్లం వెంకటనర్సయ్య, పడమర వీరాయపాలెం పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు, ఎంఈఓ వస్త్రాంనాయక్, ఎస్వీ నాగిరెడ్డి, నాయకులు ఆవుల వెంకటరెడ్డి, గుంటక నాసరరెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. కురిచేడు పీఏసీఎస్ అధ్యక్షుడు మర్రి సుబ్రహ్మణ్యం కర్రల అడితి వద్ద మండల పార్టీ కన్వీనర్ బొమ్మనబోయిన వెంకయ్య, రాష్ట్ర ఫిషరీస్ బోర్డు సలహాదారుడు షేక్ సైదా, ఎంపీటీసీలు కానాల శివారెడ్డి, బుల్లం వెంకట నర్సయ్య, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పోతిరెడ్డి నాగిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పత్తిసుబ్బయ్య, నాయకులు ఆవుల వెంకటరెడ్డి, మేరువ పెద్దిరెడ్డి, వెలుతుర్ల ఏడుకొండలు రెడ్డి, దర్గారెడ్డి, నారు శ్రీనివాసరెడ్డి, ముప్పా శ్రీను, బల్లిపల్లి వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

కురిచేడు: నూతన సంవత్సరం సందర్భంగా జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలుపార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ జాలిరెడ్డిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పడమర గంగవరం సర్పంచ్ కాసు భాస్కరరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరగంథం కోటయ్య, పాతకోట వెంకటేశ్వర్‌రెడ్డి, ధనిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారు.

దర్శి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులను కలిసి కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ నివాసంలో నూతన సంవత్సర కేక్‌ను మద్దిశెట్టి శెట్టి శ్రీధర్ కట్ చేసి అందరికీ పంచి పెంచి పెట్టారు. శ్రీధర్‌ను ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావులను దర్శి మండలం వైఎస్సార్ సీపీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎంపీపీ గోళ్లపాటి సుధాఅచ్చయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ వైవీ సుబ్బయ్య, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, తాళ్లూరు ఎంపీపీ, జెడ్పీటీసీలు శ్రీనివాసరావు, మారం వెంకారెడ్డి, ఎంపీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

తాళ్లూరు: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మద్దిశెట్టి రవీంద్ర కార్యాలయం వద్ద తాళ్లూరు మండల నాయకులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎంఎస్‌పీ నాగార్జునరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ కరిముల్లా, సర్పంచిలు మేకల చార్లెస్ సర్జన్, వలి, పీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, సుబ్బారావు ఎంపీటీసీలు బాలకోటయ్య, జీఎస్ ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు పులి ప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచి కృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మద్దిశెట్టి రవీంద్ర భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. సర్పంచిల సంఘ అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, యాడిక శ్రీనివాసరెడ్డి, కుమ్మిత జయరామిరెడ్డి, విష్ణు, యలమందారెడ్డి, విష్ణు, జీఎస్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు కూడా..

తాళ్లూరు: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి తాళ్లూరు మాజీ ఎంపీపీలు కోట రామిరెడ్డి, పోశం మధుసూదన్‌రెడ్డి, గోళ్లపాటి మోషే, జిల్లా కో ఆప్షన్ మెంబర్ షేక్ ఆదాం షరీఫ్ (బుజ్జి)లు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. వారిని గజ మాలతో సత్కరించారు. అనంతరం రీజినల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ముండ్లమూరు: నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువతీ యువకులు ఆదివారం గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. అర్ధరాత్రి క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రమణారెడ్డిపాలెం, శంకరాపురం, ముండ్లమూరు, ఉల్లగల్లు, వేంపాడు, పసుపుగల్లు, పులిపాడు గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహిళలు ఇళ్ల ముందు నూతన సంవత్సర ముగ్గులు వేసి రంగులతో తీర్చిదిద్దారు. భక్తులు ఆయా గ్రామాల్లోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దర్శిలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకులు మద్దిశెట్టి శ్రీధర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చీమకుర్తిలోని తమ నివాసంలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కార్యాలయంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సుందర సునీతాబ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, నాయకులు అడపాల శ్రీనివాసరావు, అన్నపురెడ్డి భిక్షాలురెడ్డి, మేడికొండ జయంతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుందర సునీతాబ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజులు ఆదివారం యూటీఎఫ్ నూతన డైరీ, క్యాలెండర్‌లు ఆవిష్కరించారు. యూటీఎఫ్ నాయకులు గోగుల కోటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉత్సాహం నింపిన కొత్త సంవత్సర వేడుకలు

మార్కాపురం: ఆనందోత్సవాల నడుమ నూతన సంవత్సర 2023 వేడుకలు పట్టణ ప్రజలు ఆదివారం జరుపుకున్నారు. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిలు శనివారం రాత్రి నుంచి వారి ఇళ్ల వద్ద సందడి నెలకొంది. మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్వగృహంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి దంపతులు కేక్ కట్ చేయగా వారికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషీర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సీహెచ్ అంజమ్మ శ్రీనివాస్, బుశ్శెట్టి నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ రంగారెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, కౌన్సిలర్‌లు డాక్టర్ కనకదుర్గ, షెక్షావలి, ఉస్మాన్, రంగయ్య, నగేష్, వనజాక్షి, సిరాజ్, కొత్తా కృష్ణలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డీఎస్పీ కిశోర్‌కుమార్, సీఐ భీమానాయక్‌ను పలువురు పోలీస్ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖాధికారులు, ఎన్జీఓ అసోసియేషన్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యువత సోషల్ నెట్‌వర్క్ ద్వారా కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, జనసేన ఇన్‌చార్జి కాశీనాథ్, టీడీపీ ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి ఇళ్ల వద్ద సందడి నెలకొంది. మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఎమ్మెల్యే కేపీ, జిల్లా అధ్యక్షులు జంకె, హనుమారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, పత్తి రవిచంద్ర, ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి, మురళి, జెడ్పీటీసీ బాపన్‌రెడ్డి, అక్కిదాసరి ఏడుకొండలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. జంకె వెంకటరెడ్డిని జిల్లా వ్యాప్తంగా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, ఉద్యోగులు, నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి పలువురిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మార్కాపురం టౌన్: ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆదివారం తన నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె.ఎర్రయ్య, కన్వీనర్ మండ్లా రామాంజనేయులు, జిల్లా నాయకులు అక్కల నారాయణ, ఎస్వీ ప్రసాద్, ఎన్.ప్రసాద్, టీవీ రమణ, హనుమంతరావు, కె.వెంకటేశ్వరరావు, ఎస్.రవికుమార్, సురేంద్ర, హనుమంతాచారి, అమరేశ్వర్ పాల్గొన్నారు.

కొనకనమిట్ల: కొత్త ఆశలకు ఊపిరిపోస్తూ.. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ.. 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. నూతన సంవత్సరమైన 2023కి స్వాగతం పలుకుతూ ఆదివారం మండలంలోని ప్రజలు సందడి చేశారు. శనివారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలు పాలుపంచుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి, కేపీ కొండారెడ్డి, ఉడుముల శ్రీనివాసులరెడ్డిలకు తమ అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల నివాసంలో వైఎస్సార్ సీపీ అభిమానులు కేక్ కట్ చేశారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, వైస్ ఎంపీపీలు మెట్టు వెంటకరెడ్డి, గొంగటి జెనీఫా, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మాజీ కన్వీర్ రాచమళ్ల వెంకటరామిరెడ్డి, సొసైటీ చైర్మన్లు శుభాకాంక్షలు తెలిపారు.

చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలు

దొనకొండ: గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ఆదివారం నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. స్థానిక ఏబీఎం చర్చిలో పాస్టర్ ప్రభుదాసు, ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ స్టనిస్లాస్, సీఎస్ఐ, లూథరన్ చర్చ్‌లో దైవ సేవకులు కేకు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తర్లుపాడు: తర్లుపాడులో ఎంపీపీ భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లుతో పాటు పార్టీ ముఖ్యనాయకులు ఎంపీపీ దంపతులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేపీ నివాసానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పొదిలి: నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఉత్సాహంగా జరిగాయి. వేకువ జామునే ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చర్చిలు, మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ముంగిట రంగవల్లులు వేశారు. పలు చోట్ల కేక్‌లు కట్ చేసి పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డిని ఆయన స్వగృహంలో కలిసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. సీఐ కార్యాలయంలో వేడుకలు జరిగాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసులరెడ్డిని, పట్టణ కన్వీనర్ నూర్జహాన్, మండల కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆయా చోట్ల వేడుకలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఆయా పాఠశాలలు, బ్యాంకులు, కార్యాలయాల్లో వేడుకలు జరిగాయి. అధికారులను ఇతర ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సర కోలాహలం

పెద్దదోర్నాల: నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మండలానికి చెందిన పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలు పార్టీల నాయకులు ఎంపీపీ గుమ్మా పద్మజ, తహసీల్దార్ వేణుగోపాలరావు, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, ఎస్సై శ్రీనివాసరావు సర్పంచ్ చిత్తూరి హారికను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

త్రిపురాంతకం: నూతన సంవత్సరం సందర్భంగా త్రిపురాంతకం ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, జెడ్పీటీసీ మాకం జాన్‌పాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఆర్.సుశీల వెంకట పిచ్చయ్య, సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ నేత ఎస్.పోలిరెడ్డి, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలను వివిధ శాఖల సిబ్బంది, ఇతర ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పండగ వాతావరణం నెలకొంది. తహసీల్దార్ వి.కిరణ్, ఎంపీడీఓ మరియదాస్, సీఐ రాంబాబు, ఎస్ఐ జీవీ సైదులు, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు నాగేశ్వరరావు నాయక్, భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి కె.నీరజ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



గిద్దలూరులో మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఇంట న్యూ ఇయర్ వేడుకలు



దొనకొండలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ



త్రిపురాంతకం : గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు చెబుతున్న వ్యాపారులు



త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు



గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్యకు శుభాకాంక్షలు చెబుతున్న కమిషనర్, సిబ్బంది



బేస్తవారిపేట : ఎంఈవోకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ముండ్లమూరు: ఎంపీపీ, జెడ్పీటీసీలకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తాళ్లూరులో..



హనుమారెడ్డి, ఇందిరకు శుభాకాంక్షలు తెలుపుతున్న కౌన్సిలర్లు



కొనకనమిట్ల: మాజీ ఎమ్మెల్యే ఉడుముల..



తర్లుపాడు: ఎంపీపీ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ముక్కోటికి ముస్తాబైన వెలుగొండ

- నేడు ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు
- ఉత్తర ద్వార దర్శనంలో శ్రీవారిని దర్శించుకోనున్న భక్తులు

కొనకనమిట్ల: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం వైకుంఠ ఏకాదశి నాడు పుణ్యక్షేత్రంలోని శ్రీలక్ష్మి అలివేలు మంగా సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానున్నారు. శాంతి కల్యాణం అనంతరం గ్రామోత్సవం జరుగుతుందని ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, కమిటీ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలిపారు. ముక్కోటి సందర్భంగా పలు సామాజిక కులాల అన్నదాన సత్రాల్లో భక్తులకు అన్నదానం జరుగుతుందని అన్నదాన సత్రాల కమిటీ నిర్వాహకులు తెలిపారు.

ముక్కోటి ఏకాదశి సందర్భంగా నేడు ఉత్తర ద్వార దర్శనం

బేస్తవారిపేట: స్థానిక త్రిలోక పుణ్యక్షేత్రంలోని త్రికూట వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కర్నాటి గిరీష్‌రెడ్డి తెలిపారు. అభిషేకాలు, అష్టోత్తర పూజ, ఉత్తరద్వార దర్శనం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

మార్కాపురం టౌన్: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో చెన్నకేశవ స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా విష్ణువు అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. సోమవారం వేకువజాము నుంచి భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్థానిక శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, కంభం రోడ్డులోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం, గుండ్లకమ్మ వద్ద వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో 100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ భీమానాయక్ తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూ లైన్‌లు ఏర్పాట్లు చేసినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పి.కేశవరావు తెలిపారు.



ప్రత్యేక అలంకారంలో సాయిబాబా



వెలుగొండస్వామి ఆలయం

బాబా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు

నెహ్రూ బజారులోని సాయిబాబా ఆలయంలో శనివారం అర్ధరాత్రి నుంచి సాయిబాబా ఆలయంకు భక్తులు బారులు తీరారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను చైర్మన్ బాలమురళీకృష్ణ, ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు పెరం సత్యనారాయణ, గోపాలుని హరిహరరావు, కృష్ణమోహన్ పాల్గొన్నారు. .